


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 09 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 223 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసు

**విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా**

హైదరాబాద్,నవంబర్8 అక్షరంన్యూస్)
హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసుకు సంబంధించి జగన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయడానికి విజయమ్మ, షర్మిల తరపు న్యాయవాది సమయం కోరారు. విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది. సరస్వతీ

# కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

- మహా ప్రచారంలో ప్రధాని మోడీ

**నాసిక్, నవంబర్8** (అక్షరంన్యూస్)
కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ

➤ మిగతా 2వ పేజిలో..



# జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

- 10న పదవీవిరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ, నవంబర్8** అక్షరంన్యూస్)
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న

➤ మిగతా 2వ పేజిలో..

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే



- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి



**యాదగిరిగుట్ట, నవంబర్8** అక్షరంన్యూస్)
ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన

➤ మిగతా 2వ పేజిలో..

# రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

**స్వేచ్ఛగా ధాన్యం అమ్ముకునే వెసలుబాటు**




అమరావతి,నవంబర్8 అక్షరంన్యూస్)
రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులు ఎలాంటి నిబంధనల అడ్డు లేకుండానే ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు సంఘం ప్రతినిధులు, కంపెనీల యాజమాన్యాలు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వైసీపీ హయాంలో ధాన్యం సేకరణ అస్తవ్యస్తమైందని మంత్రి మండిపడ్డారు. పంటను కొనుగోలు చేసిన 48 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల నుంచి ప్రతి గింజ కొంటామని అన్నారు. అలాగే, రాష్ట్రంలో పామాయిల్ రైతులకు స్థిరమైన ధరలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆయిల్ ఫామ్ ధరలపై ఆయిల్ ఫామ్ రైతుల ప్రయోజనాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. దేశంలోనే అత్యధిక శాతం ఆయిల్ ఫాం సాగు, అత్యధిక దిగుబడి వచ్చే రాష్ట్రం మనది. మన రాష్ట్రంలోనే మన రైతులకు ఆయిల్ ఫామ్ క్షఇఖీ ధర నిర్ణయించే పరిస్థితి తీసుకొస్తాం. రైతులకు మేలు జరిగేలా, కంపెనీలు పరిశ్రమ విస్తరించే విధంగా కృషి చేస్తాం. పామాయిల్ ధరలపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పామాయిల్ రైతులకు ఊరట లభించింది. అధికారంలోకి వచ్చిన 4 నెలలకే టన్ను ధర రూ. 12,500 నుంచి ఏకంగా రూ. 19.000కి ధర పెరిగింది.' అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిపై కేసులు పెట్టి జగన్ పైశాచిక ఆనందం పొందాడని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తోందని అన్నారు. 'మా ప్రభుత్వంలో కక్ష సాధింపు లేదు.

➤ మిగతా 2వ పేజిలో..

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

- కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్



**హైదరాబాద్, నవంబర్ 8** అక్షరంన్యూస్)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్

➤ మిగతా 2వ పేజిలో..

# కేటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు
- మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి

**ఖమ్మం, నవంబర్8** (అక్షరంన్యూస్)
పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి

# మోకాలికి దెబ్బ తగిలితే.. బోడి గుండుకు కుట్లు వేసినట్లు

- గుంపు మేస్త్రీ పాలన
- నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్** (అక్షరంన్యూస్)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు. "మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

➤ మిగతా 2వ పేజిలో..

## మోకాలికి దెబ్బ తగిలితే.. బోడి గుండుకుకుట్లు వేసినట్లు

**మొదటిపేజీ తరువాయి..** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

**మొదటిపేజీ తరువాయి..** ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. “ కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి” అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

**మొదటిపేజీ తరువాయి..** మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

**మొదటిపేజీ తరువాయి..** ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## డిజిపినే భయపెట్టే ప్రయత్నం

### జగన్ తీరుపై మండిపడ్డ జివి

**గుంటూరు, నవంబర్8 :** వైకాపా అధ్యక్షుడు జగన్ తన క్రిమినల్, ఫ్యాక్షనిస్ట్ మనస్తత్వాన్ని బయటపెట్టుకుంటున్నారని తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. డీజీపీనే బెదిరించడం ద్వారా పోలీసులను భయపెట్టాలని కుయుక్తి పన్నుతున్నారని ఆరోపించారు. 'రౌడీలను రెచ్చగొట్టి పోలీసులను భయపెట్టాలని జగన్ చూస్తున్నారు. రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేయాలని కుట్ర పన్నుతున్నారు. ఏపీలో నేరాలు తగ్గి శాంతి నెలకొనాలంటే ఆయన్ను అరెస్ట్ చేయాలి. రౌడీ షీటర్లు, హంతకులను జైళ్లకు పంపిస్తే వైకాపా దాదాపు ఖాళీ అవుతుంది' అని జీవీ ఆంజనేయులు అన్నారు.

## కంపెనీ లా ట్రిబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసు

➢ **మొదటి పేజి తరువాయి**

పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై జగన్ ఎన్‌సీఎల్‌టీలో ఇటీవల పిటిషన్ వేశారు. తనకు తెలియ కుండా తల్లి, సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని అందులో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించ కుండానే తమ పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ చెప్పారు. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

ములుగు,నవంబర్81 అక్షరంన్యూస్)

మావోయిస్టులు భద్రపర్చుకున్న డంపు, మందుగుండు సామగ్రిని ములుగు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీశ్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. తాడ్వాయి మండలం బంధాల రిజర్వ్ అటవీ ప్రాంతంలోని ఒడ్డుగూడెం గ్రామ సమీపంలోని వె÷-టటెవాగు వద్ద సీపీఐ మావోయిస్టు ఆయుధాల డంపు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం ములుగు జిల్లా పోలీసులతో పాటు బీడీటీం బృందాలు అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలు నిర్వహించాయి. సీపీఐ మావోయిస్టులు అమర్చిన ఆయుధాల డంపును గుర్తించాయి.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

**మొదటిపేజీ తరువాయి..** చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# కేటీఆర్‌కు మతి భ్రమించింది

**మొదటిపేజీ తరువాయి..** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

తప్పు చేసిన వారు ఏ పార్టీ వారైనా చట్ట ప్రకారం చర్యలు చేపడుతున్నాం. జగన్మోహన్ రెడ్డికి బుద్ధి జ్ఞానం ఉందా?. భావ స్వేచ్ఛ అంటూ జగన్ వ్యక్తి హననానికి పాల్పడుతున్నారు. భావ స్వేచ్ఛ ప్రకటన అంటూ ఆడవారిపై పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియా పోస్టుల వల్ల పవన్ కళ్యాణ్ బాధపడ్డారు. జన్మనిచ్చిన తల్లి, చెల్లిపై కూడా తప్పుడు పోస్టులు పెట్టిన జగన్ మనిషేనా?. ఆడవారిని ఏడిపిస్తే చూస్తూ ఊరుకోం, ఖబర్దార్ జగన్!. అధికారంలో ఉన్నా లేకపోయినా మేం ప్రజా సమస్యలపై స్పందిస్తామని పేర్కొన్నారు.

# అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేయండి

### జగన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన షర్మిల

### ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లడానికే అని స్పష్టీకరణ

మచిలీపట్నం,నవంబర్8((అక్షరంన్యూస్)

అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలుగా గెలిచాక అసెంబ్లీకి వెళ్లమంటే కుదరదని అన్నారు. ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లాలని కానీ, ఇంట్‌ఓ కూర్చోవడానికి కాదన్నారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైఎస్ఆర్‌సీప చీఫ్ జగన్ తీసుకున్న నిర్ణయంపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేని వారు రాజీనామా చేయాలన్నారు. జగన్ అయినా ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని ఆ హోదా లేకపోవడం వల్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని




వైసీపీ చీఫ్ జగన్ అంటున్నారు. అందు వల్ల అసెంబ్లీకి వెళ్లినా ప్రయోజనం ఉండదని అందుకే తాము వెళ్లబోవడం లేదన్నారు. మీడియానే మాకు స్పీకర్ అని.. మీడియా ముదే తాము తమ వాదన వినిపిస్తామని జగన్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నంత సేపు తాము తమ వాదన మీడియా ముందు వినిపిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా ఆయనను ప్రధాన ప్రతిపక్ష నేతగా అర్హత సాధించలేదు. సంప్రదాయంగా పది శాతం అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న వారికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తారు. రెండు కన్నా ఎక్కువ పార్టీలు అలా గెల్చుకుని ఉంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్న వారికి ఇస్తారు. వైసీపీకి పది శాతం అసెంబ్లీ సీట్లు రాకపోవడంతో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా సాంకేతికరంగా రాలేదు. అయితే స్పీకర్ విచక్షణాధికారం ప్రకారం ఇవ్వొచ్చు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు వైఎస్ జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై విచారణ వాయిదా పడింది. మామూలుగా అయితే ఆయన వైసీపీ పక్ష నేత జగనేనని ఆయన ప్రతిపక్ష పార్టీనే కాబట్టి ప్రతిపక్ష నేతేనని కాదని ఎవరూ అనడం లేదని అంటున్నారు. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమితో పాటు ఒక్క వైసీపీ మాత్రమే ఉంది. అందుకే మాట్లాడేందుకు సమయం వస్తుందని జగన్ అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా ఆహ్వానిస్తున్నారు. కానీ గత అసెంబ్లీలో జరిగిన పరిణామాలను బట్టి అసెంబ్లీకి హాజరైతే తమనూ అవమానిస్తారని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. జగన్ హాజరు కాకపోతే ఎమ్మెల్యేలను అయినా పంపితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని కొంత మంది వాదిస్తున్నారు. కానీ జగన మాత్రం.. అసెంబ్లీకి హాజరయ్యేది లేదని చెబుతున్నారు. బహుశా.. ఐదేళ్ల పాటు వారు హాజరు కాకపోతే.. నిబంధనల ప్రకారం వరుసగా మూడు సెషన్లకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం స్పీకర్ కు ఉంటుంది.



## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులు



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 08 /అక్షరం న్యూస్

న్యాల్కల్ మండల సీనియర్ నాయకులు అప్పారావ్ పాటిల్ ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, గ్రామాల మాజి సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 08 /అక్షరం న్యూస్

లిజన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని జహిరాబాద్ పట్టణం లోని ఐబి గెస్ట్ హౌస్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి ముఖ్య మంత్రి వర్యులు రెవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం అన్నదానం నిర్వహించారు. పట్టణ అద్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు మక్సుద్, రామలింగారెడ్డి, జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు సస్పెండ్



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 08 /అక్షరం న్యూస్

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు సస్పెండ్. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలని సస్పెండ్ చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. న్యాల్కల్ మండలంలోని ముంగి ప్రాథమిక పాఠశాలలో హిందీ పండిత్ గా విధులు నిర్వహిస్తున్న జయ శ్రీ బాయి ని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశం ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. ఉపాధ్యాయురాలు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతారు చేసినందున సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## తపస్ ప్రధాన కార్యదర్శిగా మోహన్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 08 /అక్షరం న్యూస్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘ తపస్ జిల్లా అధ్యక్షుడిగా దత్తాత్రి మండల కార్యదర్శిగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఝరాసంగం మండల ప్రధాన కార్యదర్శిగా మోహన్ ప్రాథమిక పాఠశాల సంగం ( కే ) ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది అన్నారు. తన ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మోహన్ తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సభ్యులు నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు గోపాల్ జిల్లా ఉప అధ్యక్షులు తుకారాం డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప మండల అధ్యక్షులు కృష్ణ ఉపాధ్యాయులు నరేష్ కృష్ణ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు ఆటో కార్మికులతో తరలి వెళ్లిన.. కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించే కార్యక్రమానికి ఆటో కార్మికులతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి నూతనకల్లు గ్రామం నుండి తరలి వెళ్లారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా

అనిల్ చౌదరి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు..

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**దానవాయిగూడెం సాంఘీక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి**







ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం : దానవాయిగూడెం సాంఘీక సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెంలో శుక్రవారం పర్యటించి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ హాస్టల్ ను సందర్శించి డైనింగ్ టేబుల్ లు, కుర్చీలను అందజేశారు. సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... గడిచిన వరదల సమయంలో రెసిడెన్షియల్ పాఠశాల మునగడం చాలా బాధ కలిగించిందని, ఆ సమయంలో ప్రిన్సిపాల్ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వరద ప్రభావిత చర్యలు తీసుకున్నామని, దీనికి కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు. పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలో డైనింగ్ టేబుల్స్, చైర్లు లేక ఇబ్బంది పడుతున్నారని పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా వాటిని నేడు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాలలో గ్రౌండ్ లో లెవల్ ఉండటం, విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్ సమస్య పరిష్కారం కోసం 2 కోట్ల 80 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాల భవనం పనులు పూర్తయ్యాయని, పెండింగ్ ఉన్న చిన్న, చిన్న పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. జనరేటర్ కాకుండా సోలార్ పవర్ పెడితే తక్కువ మెయింటెనెన్స్ ఖర్చుతో వినియోగించుకోవచ్చు అని, దీని ప్రతిపాదనలు రూపొందించిసమర్పించాలని మంత్రి సూచించారు. పాఠశాల కాంపౌండ్ వాల్, గ్రౌండ్ సమస్య త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేసిందని అన్నారు. పేద వర్గాలకు చెందిన పిల్లలకు మంచి విద్య అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని మంచి స్థాయికి ఎదిగితే తల్లిదండ్రులు, టీచర్లు ఆనందపడ్తారని అన్నారు. ప్రస్తుతం ఉన్న వనరులు వినియోగించుకుంటూ మంచి మార్గంలో నడుస్తూ, టీచర్ల బోధలను సక్రమమైన మార్గంలో తీసుకుంటూ పిల్లలు గొప్ప స్థాయికి చేరుకోవాలని మంత్రి సూచించారు.

అనంతరం మంత్రి విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.

కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకుని మంత్రి విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయదుర్గ, డిసిఓ రాజ్యలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ పార్థసారధికి అశ్రు నివాళులు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం ట్రాఫిక్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జాలాది పార్థసారథి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు.. ఆయన మరణ వార్త యావత్ పోలీస్ డిపార్ట్మెంట్ ను కలచి వేసింది.. పార్థ సారథి విధినిర్వహణలో ఎంతో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ.. పోలీసు ఉన్నత అధికారుల ప్రశంసలు పొందాడు. ఆయన మృతి వారి కుటుంబ సభ్యులకు, మరియు పోలీసు డిపార్ట్మెంట్ కి తీరనిలోటు అని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.. ఈ మేరకు ట్రాఫిక్ కానిస్టేబుల్ పార్థసారధి మృతి పట్ల ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ట్రాఫిక్ సిఐలు మోహన్ బాబు ఎస్ ఐ లు , పోలీస్ సిబ్బంది ఆయన మిత్రుడు సంతాపం ప్రకటించారు..

## మద్దతు ధరపై పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలుకు చర్యలు.....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల,**

**గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు..**

**నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి..**



ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో

మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నేలకొండపల్లి గ్రామంలో పర్యటించి పి.ఎం.శ్రీ నిధులు 13 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి, ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 31 లక్షలతో, ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైస్ గోడౌన్ వరకు 20 లక్షలతో, సెంట్రింగ్ దుర్గారావు ఇంటి నుండి ట్యాంక్ ఎస్సీ బాలికల హాస్టల్ వరకు 12, లక్షల 50 వేలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 25 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 5 లక్షలతో చేపట్టిన సైడ్ కాలువ నిర్మాణ పనులకు, ఎస్.డి. ఎఫ్. నిధులు 14 లక్షలతో చేపట్టిన పైనంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి ఆరెగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని, ప్రణాళిక ప్రకారం వచ్చే విద్యా సంవత్సరం కనీసం 120 నుంచి 130 మంది విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

అనంతరం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి, వేడుకలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో

రైతును రాజు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, దీనికి అనుగుణంగా రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను మద్దతు ధర చెల్లించడంతో పాటు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించి అమలు చేస్తున్నామని అన్నారు.

గతంలో రైతులను నిర్లక్ష్యం చేసిన పాలకులు నేడు అపోహలను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం ఏదైనా మంచి సూచనలు ఉంటే ప్రభుత్వానికి తెలియజేస్తే తప్పనిసరిగా పాటిస్తామని అన్నారు. గత నాలుగు, ఐదు రోజుల నుంచి ఖమ్మం జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మరో 50 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని, వీటికి పూర్తి స్థాయిలో మద్దతు ధర, 500 బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. వడ్లు మాత్రమే కాకుండా సిసిఐ ద్వారా పత్తి పండించిన రైతులకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. తేమ వంటి కారణాలు చెబుతూ రైతులను ఇబ్బంది పెట్టాలని వ్యాపారులు, అధికారులు ప్రయత్నిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతుకు ఎక్కడ ఇబ్బంది లేకుండా మద్దతు ధరపై పంటలు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్ ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి తహసీల్దార్ మాణిక్యరావు, ఎంపిడిఓ ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపల్లి మండల కేంద్రంలో లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్0 8

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను రఘునాథపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడుకోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు,పండ్లు పాలు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తూ, ఆరు గ్యారంటీలను అమలు చేయడా నికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుకుంటున్నామని శ్రేణులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, మహమ్మద్ ఇబ్రహీం పాషా, తోటకూర రమేష్, కడారి రవి, ఐల మల్లయ్య, రాకేష్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ శ్రే ణులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం..... రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం విద్యపై ఖర్చు..

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి..

రామన్నపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

పేదలకు మంచి విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యపై ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేటలో పర్యటించారు. రామన్నపేట ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8 నుండి 10 వ తరగతి చదువుతున్న బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి మాట్లాడుతూ,లి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 8 నుంచి 10వ తరగతి వరకు దూర ప్రాంతం నుంచి వచ్చి చదువుకునే బాలికల ఇబ్బందిపై జిల్లా విద్య శాఖ అధికారి సమాచారం అందించడంతో బాలికలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించే సైకిళ్లతో ఈ కార్యక్రమం చివరి దశకు చేరుకుందని, నేడు 62 సైకిల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ ట్యూటర్ ను నియమించాలని, వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలలకు అవసరమైన ప్రతిపాదనలు అందిస్తే తన పరిధిలో వీలైనంతవరకు సహకారం అందజేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు అవసరమైన అదనపు తరగతుల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి త్వరలో నిధులు విడుదల చేస్తామని అన్నారు. ప్రస్తుతం 380 ఉన్న విద్యార్థుల సంఖ్య భవిష్యత్తులో 500 చేరితే పాఠశాలకు ఏమి కావాల్సి వచ్చినా చేసి పెడతానని మంత్రి అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు మంచి విద్య చదవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి ఖర్చు చేస్తుందని అన్నారు. నేలకొండపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో తక్కువ విద్యార్థులు ఉండడం గమనించానని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మంత్రి జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల విశ్వాసం కల్పిస్తేనే మన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, సమ్మర్ హాలిడేలలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, పిల్లలకు అవసరమైన వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేయించి చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు చాలా కష్టాలు పడి మనల్ని చదివిస్తారని, మన గురువులు, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ విద్యార్థులు చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని బాగా స్థిరపడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది..




జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

విద్యాలయాలకు స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే వసతులను సక్రమంగా ఉపయోగించుకోవాలి.. జిల్లా కలెక్టర్స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ స్కూల్ లను ఎంచుకొని పరిపూర్ణంగా సౌకర్యాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్హెల్పింగ్ హాండ్స్ పురుషోత్తమరావు ఎంబిబిఎస్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థి కలెక్టర్ చేతుల మీదుగా చెక్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట , జిల్లా సిఎంఓ యలగందుల రాజశేఖర్, వివిధ ఎన్జిఓ సంస్థల ప్రతినిధులు బాబు, పసుమర్తి రంగారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సుధాకరరావు, పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరిచి సౌకర్యాలు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థలు భాగాస్వాములు కావాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో శుక్రవారం విద్యాశాఖకు సహకరిస్తున్న ప్రభుత్వేతర సంస్థల (ఎన్జిఓలు) ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛంద సంస్థల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలను ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ఎన్జిఓల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇకపై పూర్తిస్థాయిలో ఆయా సంస్థలను సమన్వయ పరచి ఆయా పాఠశాలలలో అవసరాలను వాటికి తగిన సంస్థలతో సహకారాన్ని పొందటానికి వారి ద్వారా సమకూరిన వస్తువుల నిర్వహణ విషయంలోనూ ముందస్తుగా తగిన ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. తోడ్పాటు అందించే సంస్థలతో సమన్వయం చేయాలని జిల్లా సిఎంఓ యలగందుల రాజశేఖర్ ను కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున తొలిసారిగా ఇటువంటి చొరవ చూపి అందరిని ఒక వేదిక పైకి తేవటం అభినందనీయమని, తమ అభిప్రాయాలు తెలుసుకుని సానుకూలంగా స్పందించినందుకు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

# మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వు జారీ



ఉత్తర్వులు జారీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ జిల్లా అధ్యక్షులు: ఎండీ. యాకూబ్ పాషా

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.08/ అక్షరం న్యూస్ బీ నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యాదినోత్సవం మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహించాలని 2015 లో మైనారిటీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, రాష్ట్రంలో ఎక్కడ కూడా మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించకుండా నిర్లక్షం చేసారని అన్నారు . ఇట్టి విషయాన్ని గత నెల.23న ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, మైనారిటీ కార్యదర్శితో పాటు రాష్ట్ర మైనారిటీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీంతో స్పందించిన మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తస్బీర్ ఇక్బాల్ గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేయడము జరిగిందని అన్నారు. ఈ ఉత్తర్వులు జారీకి సహకరించిన ప్రభూత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్నీ ప్రభూత్వ కార్యాలయాల్లో నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు.

## రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల ను ఘనంగా



జరిపిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

55వ జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం

పండితాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకుని బాణాసంచాకాల్చారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం

ఏడు లక్షల కోట్ల అప్పుచేసి, తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చినప్పటికీ, 10 సంవత్సరాల పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని, కుట్రలు చేసినప్పటికీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని ఏకం చేసి పార్టీని గెలిపించారని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల ను విజయవంతంగా కేవలం 11 నెలల్లోనే అమలు చేసి తెలంగాణ ను ప్రగతివైపు నడిపిస్తూ ప్రతిపక్షాలకు చెమటలు పట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు. ఉన్నత విద్య చదివి కేవలం జడ్పిటిసి స్థాయి నుండి క్రమశిక్షణతో రాజకీయాలలో ఉన్నత స్థాయికి ఎదిగి ఈరోజు ముఖ్యమంత్రి కావడం చాలా గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె ఫతే మహమ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర సుశీల, బానోత్ నరసింహ నాయక్, చల్ల మల్లయ్య, మేకల మల్లికార్జునరావు, ఎస్.కె రబ్బాని పాషా, అంబడిపూడి సత్యం, మేకల మహేష్ బాబు, , గుగులోతు రవి, భూక్య నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు, భుక్యా సుమన్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, చింతల వెంకయ్య, బద్దల రాజేష్ రాయల నాగ శంకర్, గుగులోతు చింటూ, భానోత్ వీర నాగులు, దాసరి గురేష్, పల్లె వెంకట్రాములు,మామిళ్ళ చిన్న నర్సయ్య, చిరుమర్తి నాగరాజు, నాగండ్ల జగ్గయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ లో విద్యుత్ సరఫరా నిలిపివేత...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

శనివారం తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో

మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.తల్లాడ సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

# డాక్టర్ బి.ఎస్ రావు ఆధ్వర్యంలో మెగా విఐపి డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలు ప్రారంభం




మొదటి మ్యాచ్ లో పోలీస్ జట్టు , రెండో మ్యాచ్ లో సింగరేణి జట్టు విజయం

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.08/ అక్షరం న్యూస్: డాక్టర్ బిఎస్ రావు ఆధ్వర్యంలో మెగా విఐపి క్రికెట్ పోటీలు ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోచ్ సన్నీ సోబర్స్ అధ్యక్షతన కొత్తగూడెం ప్రకాశం మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ 8,9,10,11 తేదీల వరకు నిర్వహించినట్లుగా నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు ప్రారంభమైన మ్యాచ్ లో పోలీస్ మరియు డాక్టర్ జట్లు తలపడగా, పోలీస్ జట్టు సునాయాసగా విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 20 ఓవర్లు ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 224 /7పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు 162 /4 పరుగులు చేసి ఓటమిపాలైంది. పోలీస్ జట్టులో రమణారెడ్డి(59), గోపాల్ ( 50) నాగరాజు (31) అత్యధిక పరుగులను అందించారు.రెండో మ్యాచ్లో సింగరేణి జట్టు మరియు పంచాయతీరాజ్ జట్లు తలపడగా సింగరేణి జట్టు 20 ఓవర్లు ముగిసే సమయానికి 229/4 పరుగులు సాధించింది, పంచాయతీరాజ్ జట్టుకు230 పరుగుల విజయ లక్ష్యాన్ని వారి ముందు ఉంచగా,19.3 ఓవర్లు ముగిసే సమయానికి 108 /10పరుగులతో ఓటమి పాలైంది. సింగరేణి జట్టులో సాయి రాకేష్ (105) పరుగులు, నాగమోహన్ (65) పరుగులు చేసి అత్యధిక పరుగులను అందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు



మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ నవంబర్.08/ అక్షరం న్యూస్బీ ముఖ్యమంత్రిగా ఫస్ట్ బర్త్ డే జరుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని

కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని రెవిన్యూ ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు చిన్ని, తూము చౌదరి పార్టీ శ్రేణులతో కలిసి క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అట్టడుగు స్థాయి నుండి రాజకీయం మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా విజయం సాధించి, ప్రజా ప్రతినిధిగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి తన శక్తి సామర్థ్యాలతో తక్కువ కాలంలోనే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యారని అభినందించారు. తన రాజకీయ వ్యూహాలు, పదునైన విమర్శనాస్త్రాలతో అనతి కాలంలోనే పెద్ద నేతగా గుర్తింపు పొందారనీ రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.తన రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లు, కేసులు ఎదురైన భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొన్నారనీ జైలు జీవితం కూడా గడిపారన్నారు. అయినప్పటికీ చెక్కు చెదరని మనో ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సీఎం హోదాలో ఫస్ట్ బర్త్ డే జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి కొత్తగూడెం నియోజకవర్గం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కోనేరు సత్యనారాయణ, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, కౌన్సిలర్ లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, రావి రాంబాబు, బాల పాసి, సుందర్ లాల్ కోరి, పూనెం శ్రీనివాస్, వాణిరెడ్డి, హైమావతి, పద్మ, శాంతి, మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, జానీ, అయూబ్ ఖాన్, కొంపల్లి వీరయ్య, దెయ్యాల సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెడిమిక్స్ ప్లాంట్ ను తొలగించాలి

**- ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సీతారాం ధూళిపాళ్ల**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 08/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఇబ్బందిగా మారిన రెడిమిక్స్ ప్లాంట్ను తొలగించేలా చొరవ తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సీతారాం ధూళిపాళ్ల అన్నారు. శుక్రవారం ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని మై హోమ్ అవతార్, హాల్ మార్క్ విసీనియాలో గృహ సముదాయాలకు చేరువలో నెలకొల్పిన బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్ కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం ఆర్డీసీ కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై స్థానికులు అందరూ కలిసి రెడీ మిక్స్ కు వ్యతిరేకంగా కాలుష్య నియంత్రణ మండలిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంక్రీట్ ప్లాంట్ పునరుద్దరణ ఫలితంగా చిన్న పిల్లలు, వృద్దులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనారోగ్యాలకు గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ప్రధాన రహదారులు సైతం పూర్తిగా దెబ్బ తిన్నాయని వివరించారు. ఈ మేరకు నిపుణుల కమిటీ ఫిర్యాదును స్వీకరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గౌతం కృష్ణ, గోపాలరావు, సుబ్బారెడ్డి, నారాయణ, రవి, అప్పారావు, నాగరాజు, హనుమంతప్ప, సుధాకర్, సురేందర్, రెడ్డి సురేష్, రజ్వాని, ప్రతాప్, రామ్, స్వామి, దినేష్, మనోహర్, అభిషేక్ రెడ్డి, వెంకట్, నిరంజన్, రవి కాంత్ రెడ్డి, సంతోష్, రాధిక, శ్రీకాంథ్, మణికంఠ, శేఖర్, కౌన్సిల్ సభ్యులు అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, బొమ్ము ఉపెంద్రనాద్ రెడ్డి, కుంభగళ్ళ ధనరాజ్, సంగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినవేడుకలు

## ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 8 (అక్షరం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అప్పుల కూబిలోకి నెట్టివేసింది బి.ఆర్.ఎస్.ప్రభుత్వం దొరల పాలనను అంతం చేసి బడుగు బలహీన వర్గాల ఆశలను సజీవంగా ఉంచుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన ధీరుడు రేవంత్ రెడ్డి ప్రజా ధనాన్ని దోచుకుతుంటున్న బి.ఆర్.ఎస్. పార్టీని గద్దె దించిన వీరుడు రేవంత్ రెడ్డి గారు శుక్రవారం అనగా ఈరోజున గంగారం మండల కేంద్రంలోని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా జన్మదిన వేడుకలను నిర్వహించగా అట్టి వేడుకలకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు విచ్చేసి కేకును కట్ చేసి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భముగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియమ్మ ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినబి.ఆర్.ఎస్.పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల కూబిలోకి నెట్టివేసింది అని అన్నారు. దొరల అహంకార ధోరణితో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి, ప్రశ్నించే గొంతుకను నిర్బంధంలోకి నెడుతూ, ప్రజా ధనాన్ని అక్రమంగా దోచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న బి.ఆర్.ఎస్. పార్టీని ఎదుర్కొని, అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన కూడా బెదరక బి.ఆర్.ఎస్.పార్టీ అక్రమాలను తన గళం ద్వారా ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ పార్టీని తెలంగాణ గడ్డ మీద అధికారంలోకి తెచ్చిన వీరుడు రేవంత్ రెడ్డి గారని అన్నారు. ప్రజా పాలనను తెలంగాణ రాష్ట్రంలోకి తెచ్చి గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సచివాలయం ముందు వేసిన కంచేలను తొలగించిన ధీరుడు రేవంత్ రెడ్డి గారని అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, గత ప్రభుత్వాలు చేయలేని రైతు పంట రుణమాఫీ చేసి రైతుల పాలిట దైవంలా నిలిచాడు అని అన్నారు. తల్లి సోనియా గాంధీ గారు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న రాబందుల నుండి తరిమేసి బానిస సంకెళ్లను తెంచి, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు మెగా డిఎస్సీ, గ్రూప్ పరీక్షలు ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి గారిది అని అన్నారు. హాస్టల్ యందు ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు అండగా నిలబడి 45% డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి గారిది అని అన్నారు. రైతులకు అండగా నిలబడి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తూ క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి దేశానికి అన్న పెట్టే రైతన్న శ్రేయస్సే ధ్యేయం అని నిరూపించారు. అలాగే దసరా పర్వదినం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు.

అలాగే సమగ్ర కుటుంబ సర్వే మరియు కుల గణన చేసి అన్ని కులాలకు జనాభా దామాషా ద్వారా రిజర్వేషన్ అందేలా చర్యలు తీసుకుంటున్నాడని అన్నారు. అలాగే ఈ నెల చివరి వరకు రైతులకు రైతు భరోసా అందించి రైతులకు మరో సారి అండగా నిబడుతున్నాడు అని అన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా బ్రతుకుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు, నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తున్న అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జడ్పీటీసీ వైస్ ఎంపీపీకో ఆప్షన్ మండల ప్రధాన కార్యదర్శి, మండల రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు




## మాదరబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
స్థానిక విఠల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాథ ఆశ్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశానుసారం శుక్రవారం రామగుండం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 1 అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదరబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అమ్మ పరివార్ ఆశ్రమంలో చిన్న పిల్లల మధ్య జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి పిల్లలకి పండ్లు బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయినా రవికుమార్,సుతారి లక్ష్మన్ బాబు,గడ్డం శేఖర్,సతీష్ గౌడ్,వెంకట రమణ,కారం వినయ్,శంకర్,మీసాల సతీష్,కంకణాల రాజు,చారి,నారాయణ,హకీం,వెంకటేష్,ప్రసాద్,రామ్ చెంద్రాన్,మేడీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### – ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు




**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ నవంబర్ 8(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వారి జన్మదిన వేడుకలు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నడుమ భారీ కేక ను కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్,భానోత్ విజయ రూప్ సింగ్ మాజీ ఎంపీపీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధికార ప్రతినిధి వజ్జ సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి కంకణ బద్ధులై రాష్ట్రంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా వారు పోరాడిన తీరు దొరల గడిలను బద్దలు కొట్టిన తీరు టిఆర్ఎస్ ప్రభుత్వంను ఎదిరించిన తీరు వారి అవినీతి అక్రమాలను వెలికి తీసి వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయుటలో వారికి వారే సాటి అందుకే రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు మహిళలు బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలు రేవంతన్న పాదయాత్రకు బ్రహ్మరథం పట్టి పెద్ద ఎత్తున నీరాజనాలు అందించారు రాష్ట్రంలో రేవంతన్న పరిపాలనకు శ్రీకారం చుట్టారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉద్యోగ అవకాశాలు, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసే తీరు ప్రజల హృదయాల్లో చరిత్రలో నిలిచిపోతారు రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకంగా ఒక ప్రణాళిక ను ఏర్పాటుచేసి వారికి ఇందిరమ్మ రాజ్యాన్ని అందిస్తున్నారు మహిళకు ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ వంట గ్యాస్, ఉచిత విద్యుత్తు, మహిళలకు పెద్ద మొత్తంలో బ్యాంకులలో వడ్డీలేని రుణాలు , అతి త్వరలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వరిధాన్యం కు 500 బోనస్ ప్రభుత్వం మద్దతు ధర తదితర అంశాలు మేనిఫెస్టో ప్రకారం విడతల వారీగా ప్రతి ఒక్కటి అమలు చేసే తీరు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు అందుకే మన రేవంతన్నకు భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో మనకు సుపరిపాలన అందించి రానున్న రోజుల్లో అధికారికంగా ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని మనసా వాచా భగవంతుని కోరుకుంటున్నాం అని అన్నారు తదానంతరం ప్రైమరీ స్కూల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాలు పెన్సిల్ పెన్నులు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు గుమ్మడి సమ్మయ్య ఆదర్శ రైతు మండల అధ్యక్షులు మల్లెల రణధీర్, హలవత్ సురేష్ఇర్ప రాజేశ్వర్ రాజం సారంగం బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బోడ ఈర్య నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బుర్కా నరేందర్ వేలుదండి వేణు, అజ్మత్ పాషా మైనార్టీ సెల్కట్రోజు బిక్షపతి చారి నోముల ప్రశాంత్ జిల్లా యూత్ కార్యదర్శి, ఎండి సయ్యద్ కో ఆప్షన్ కృష్ణ వెంకన్న, మలన తదితరులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రేవంత్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ

## అధ్యక్ష పోటీలో యలమందల జగదీష్...

### నా పూర్తి సహకారం ఉంటుంది.. మంత్రి పొంగులేటి

### సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ సోదరులకి సూచించిన... మంత్రి పొంగులేటి



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడుగా పోటీ చేయుచున్న యలమందల జగదీష్ శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో తన అనుచరులు వందమందితో భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి తమరి ఆశీర్వాదం కావాలని కోరిన వెంటనే మంత్రి పొంగులేటి అభినందనలు తెలియజేస్తూ.. మీకు నా సహాయ సహకారాలు ఉంటాయి అని ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం నా సోదరుడు యలమందల జగదీష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి మంత్రి పొంగులేటి సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం నగర నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు, గుండ్లపల్లి శ్రీనివాస్, నంద్యాల రాము, సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సంఘ సభ్యులు సురభి సందీప్, శ్రీగాద శ్రీనివాస్, సింధూర నరసింహారావు, శ్రీరామ సైదులు, యలమందల కోటయ్య, జూలూరి హరీష్, యలమందల శ్రీను, గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

### పేదల, కష్ట జీవుల, కార్మికుల పార్టీ సిపిఐ...త్యాగాలతో నిర్మితమైన సిపిఐకి ఎదురు లేదు

### ప్రజాబలంతోనే వందేళ్లు ... కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి

### ప్రజలకు సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే: కూనంనేని

### కూనంనేని సమక్షంలో పలు ప్రాంతాల నుంచి 500మంది సిపిఐలో చేరిక




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.08/ అక్షరం న్యూస్**
పేద ప్రజల, కష్టజీవుల, కర్షకుల, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో శుక్రవారం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుంచి వివిధ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, సామాజిక సంఘాల్లో క్రియాశీలక పాత్రా పోషించిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కూనంనేని ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సిపిఐ ది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్దే అంతిమ లక్ష్యం గా శ్రమిస్తున్నానని, వివిధ పార్టీలకు చెందిన, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, మోహనరావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, యాకూబ్ పాషా, జమీల్, బానోత్ పద్మ, వడ్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న, సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్ట నాగయ్య, పులిచెర్ల విశ్వనాథం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సిపిఐలో చేరాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి, కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జగదీష్ యాదవ్ కు సన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 8 :**
తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ ను జిల్లా కబడ్డీ అసోసియేషన్, సైక్లింగ్ అసోసియేషన్అధ్యక్షుడు వై కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.శుక్రవారం హైదరాబాద్ లోని ఒలంపిక్ భవన్ లో జగదీష్ యాదవ్ శాలువాతో సత్కరించారు. జనగామ జిల్లాను క్రీడల్లో ముందుంచాలని జగదీష్ యాదవ్ సూచించినట్లు కుమార్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బండి కుమార్, దుబ్బాక హరీష్, బాల్నె పరుశరాములు, ముప్పిడి సాంబ, మర్కాల మహేందర్ ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం..

**ఖమ్మం/ వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్)**
వైరా సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా సిరిపురం, గండగలపాడు, స్టేజి పినపాక, లక్ష్మిపురం,పూసలపాడు, గౌండ్లపాలెం, ఖానాపురం కొండాకొడిమ, సోమవారం, రెబ్బవారం, కోష్టాల, తాడిపుడు గ్రామాలలో ఉదయం 9.00 నుండి 11.00 వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా ఆసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు వినియోగదారుల కోరారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/నవంబర్-8/ అక్షరం న్యూస్/**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పరిధిలో గల సారపాక గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయినటువంటి, ఇంగువ రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగించేందుకు,ఆయన చేస్తున్న కృషి ఆనందదాయకంగా ఉందని ఈ వేడుక సందర్భంగా అన్నారు.తెలంగాణ ప్రజల కోసం ఆయన తీసుకువస్తున్న పథకాలు, పేదవారి జీవితాలకు ఎంతో ఆనందదాయకంగా మారాయని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ఆనందపు సందడుల మధ్య కేక్ కట్టింగ్ నిర్వహించారు. ఈ కేక్ కటింగ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వారికి ఉన్న అభిమానాన్ని తెలియజేశారు.

## ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షునికి మాతృవియోగం

### పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ.



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి నవంబర్ 8(అక్షరం న్యూస్ )**

తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏం పర్వత రెడ్డి తల్లి ఎం కౌసల్యమ్మ గురువారం రాత్రి మృతి చెందారు, శుక్రవారం ఆమె మృత దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్ల,చంద్రమౌళి, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్, సూర్య శంకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్1 బాధిత కుటుంబాన్ని ఓదారుస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ.

## గోదావరి ఖని చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు అదేవిధంగా అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికి అనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు చేశారు అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్ మంజూరు తో పాటు రుడాను ఏర్పాటు చేయడం జరిగింది అభివృద్ధి అంటే ఈ ప్రాంతంలో ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రాజెక్టులను తీసుకురావడం ఆర్థికంగా ఈ ప్రాంతం బలోపేతం కావాలని వారు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో దిటి బాలరాజు, పాత పెల్లి ఎల్లయ్య, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, ఫజల్, ఆదేపు రవి, గుండేటి శంకర్, అల్లి శంకర్, కుడిదల శివ, విజయ్, ముల్లంగుల రమేష్, వెంకటరమణ,గుమ్మడి రవి,అబిద్, సన్నీ, శాంతి, శారదా, అనిల్, రాజు, తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంఇఓ





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 8 (అక్షరం న్యూస్)**

గంగారం మండల ఇన్చార్జి విద్యాశాఖాధికారిగా రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు కొత్త గూడ మండల ఓటాయి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జి మండల విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అవినీతి అక్రమాలకు తావులేకుండా విద్యాశాఖ ను నడిపిస్తానని తెలిపారు ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ సంఘాల సభ్యులు ఎంఇఓ కు అభినందనలు తెలిపారు

# ఈనెల 10 న జిల్లాలో సదర్ సమ్మేళమును విజయవంతం చేయండి రాజుయాదవ్



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్)**

ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమం గోడ పోస్టర్ను ఆవిష్కరించిన యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ సదర్ సమ్మేళనానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున యాదవ సోదరులు హాజరుకావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ సదర్ సమ్మేళనానికి ముఖ్యమైన ప్రాధాన్యత ఉంది దీపావళి జరిగిన తర్వాత మూడవ రోజున యమ విదియ అంటారు. ఈరోజు అతి పవిత్రమైన రోజు యువ ధర్మరాజు దున్నపోతుపై తన చెల్లెలిగారైనటువంటి యమునా దేవి వద్దకు వెళతారు అప్పుడు యమునా దేవి ఎంతో ఆప్యాయతతో తన అన్న అయినటువంటి యువధర్మరాజును స్వాగతం పలికి భోజనానికి ఏర్పాట్లు చేసి కార్యక్రమం ముగిసిన తర్వాత అన్నకు కానుకలు ఇచ్చి పంపుతుంది ప్రతి పండుగకి అక్కాచెల్లెళ్లకి అన్న తమ్ముళ్లు కానుకలు ఇస్తారు కానీ ఈ పండుగకి చెల్లెలి గారే అన్నలకు కానుకలు ఇచ్చే పండుగ ఇది ఒక్కటే మరియు యమునా దేవి యాదవ వంశస్తురాలు కావడం విశేషం ఈ కార్యక్రమం గతంలో నార్త్ ఇండియా లో ఉండేది దీనిని మన హైదరాబాదులో గతంలో నుండి నిర్వహిస్తున్నారు. ఇప్పుడు మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించడానికి తలపెట్టామని ఇట్టి కార్యక్రమం జెండా చౌరస్తా పెద్దపల్లిలో నిర్వహించబడును 10-11-2024 ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు సదర్ సమ్మేళనం జరుగును కావున యాదవ సంఘం జిల్లా నాయకత్వం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి జిల్లాలోని మరియు మండలంలోని మరియు అన్ని గ్రామాల నుండి కులమతారకతీతంగా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు రాజు యాదవ్ మరియు బాయమ్మపల్లి మాజీ సర్పంచ్ తెల్సూరి కొమురయ్య యాదవ్ మరియు కొలనూరు మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ బండారి శ్రీను యాదవ్ రాసాల వెంకటేష్ యాదవ్ ఆయుధం సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ

### ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి



**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్థానిక 43వ డివిజన్లో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.5,00,000లతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ మహంకాళి స్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసి విభాగం కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహిస్తుండగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి,ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్ళగా,స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.500000/-లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కేటాయించగా,ఈరోజు ఆ పనులను కొబ్బరికాయలు కొట్టి, ప్రారంభించడం జరిగిందని,రానున్న రోజుల్లో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని,రామగుండం నియోజకవర్గ పూర్వ వైభవం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రమిస్తున్నారని, వారికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని,కొంతమంది బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి నిరోధకులుగా పిచ్చి కూతలు కూస్తే, విజ్ఞులైన ప్రజలు ఎవరూ విశ్వసించరని, అతి త్వరలోనే జరుగబోయే అభివృద్ధి పనులతో వారి నోర్లు మూతపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్ , కార్పొరేటర్ ఎండీ.ముస్తాఫా, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు రామకృష్ణ,పులి రమేష్ ,అడప కృష్ణ, అనుదీప్ ,కుమ్మరి సురేష్ మరియు 43వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ యోగాను అలవరుచుకోవాలి

### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి యోగా తరగతులు

### పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి జిల్లా :ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /నవంబర్.08/ అక్షరం న్యూస్**

పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు మరియు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే ఇకపై ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. యోగా, ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొనవచ్చని అన్నారు. కావున పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు మరియు సిబ్బంది హాజరయ్యారు.

# ఘనంగా ఎమ్మెల్యే విజయరమణరావు పుట్టిన రోజు వేడుకలు

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కాంగ్రెస్ నాయకులు మధ్య కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజయరమణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అభిమానులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపిచించారు తదుపరి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అభిమాని ఓదెల మండలనికి చెందిన హరికాంత్ పడిపించిన పాటను స్థానిక నాయకులతో అభిమానులతో కలిసి పాటను ఆవిష్కరించారు అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## తెల్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి నవంబర్ 8(అక్షరం న్యూస్ )**

తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, యువజన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు మండల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్2 సీఎం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## ఓటరు సవరణ ను సద్వినియోగం చేసుకోవాలి తాసిల్దార్




**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్)**
స్పెషల్ కాంపెయిన్ డే సందర్భంగా 01.01.2025 నాటికీ 18 సం. రాలు నిండిన యువతి యువకులు కొత్త ఓటరు నమోదు మరియు సవరణ, మార్పులు చేసుకొనుటకు అవకాశం ఉన్నందున మీ మీ గ్రామములోని బూత్ లెవెల్ అధికారులు తేది. 09.11.2024 శనివారం మరియు తేది. 10.11.2024 అదివారం ( రెండు రోజులు ) ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెయిన్ కలదు. కావున మీరు మీ సంబందిత పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధరఖాస్తులు సమర్పించగలరు కావున ఇట్టి అవకాశన్ని సంద్వినియోగం చేసుకోగలరనితహసీల్దార్, బి యాకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు

## పూడ్చబడిన యువకుని శవాన్ని వెలికి తీసి పంచనామా.ఎస్సై బి నరేష్

**నాగర్ కర్నూల్ జిల్లా /తెలకపల్లి /నవంబర్ 8(అక్షరం న్యూస్ )**



మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పూడ్చబడిన వ్యక్తి శవాని వెలికి తీసి పంచనామా నిర్వహించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన సామ నవీన్ (23) అనే యువకుడు గతనెల 17 వ తేది మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో తన ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోవడంతో మృతుని శవాన్ని మరుసటి రోజు వారి కుటుంబ సభ్యులు బొప్పలి శివారులో గల స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని మరణంలో అనుమానం ఉన్నదని మృతునీ తండ్రి మున్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం తహసిల్దార్ జాకీర్ అలీ.నాగర్ కర్నూల్ జనరల్ హాస్పిటల్ టీమ్ ఆఫ్ డాక్టర్లు హనుమంతరావు, దశరథం సమక్షంలో పూడ్చబడిన శవాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## నూతన మార్కెట్ డైరెక్టర్ కు ఘనంగా సన్మానం



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 8 అక్షరం న్యూస్**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా నియమితులైన రాగినేడు గ్రామానికి చెందిన సోమ చంద్రయ్యను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ చింతపండు సంపత్,డైరెక్టర్లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు నర్సరీ బడ్జెట్ రికార్డు నిర్వాహణాలపై రివ్యూ మీటింగ్

### అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాజేశ్వరి.




**నాగర్ కర్నూల్ నవంబర్ 8(అక్షరం న్యూస్ )**
నాగర్ కర్నూల్ క్లస్టర్ లోని 5 మండలాల ఎంపీడీఓ, ఏపిఓ లు ,ఈసి లు సాంకేతిక సహాయకులు, ఎఫ్ ఏ లు గ్రామాలలో ఉపాధి కూలీలుకు చేపట్టవలసిన పనులు, నర్సరీలు,బడ్జెట్ తయారీ రికార్డుల నిర్వహణలపై రివ్యూ మీటింగ్ జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రాజేశ్వరి శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపిడిఓ ఆఫీస్ లో నాగర్ కర్నూల్..తాడూరు, తిమ్మాజిపేట్, బిజనపల్లి తెల్కపల్లి మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు,ఏపీవోలు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ , సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులకు వివిధ మండలలో గ్రామస్థాయిలో చేపట్టవలసిన పనులు,ఉపాధి హామీ కూలీలు చేయుటకు కావలసిన లేబర్ ,బడ్జెట్,నర్సరీల నిర్వహణ,వాటి రికార్డుల నిర్వహణ గురించి రివ్యూ జరిగింది.ఈ రివ్యూ లో కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎంపీడీవోలు ఏపిడి శ్రీనివాస్ క్లస్టర్ టిపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా వరి ధాన్యం కొనుగోలు

**.... సహకార సంఘం ఆధ్వర్యంలో 243 ధాన్యం కొనుగోలు ప్రారంభం**
**... ఇప్పటివరకు 30 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు**
**.... కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**..... జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల**




**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 8 అక్షరం న్యూస్బీ**
పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని పెద్దపల్లి జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల తెలిపారు. రబీ పంట సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో ఆమె అక్షరం ప్రతినిధితో శుక్రవారం ప్రత్యేకంగా మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 243 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటివరకు 31 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని ఆమె వివరించారు. ఇప్పటివరకు తమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 30 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. రైతులు మధ్య దళారులను నమ్మి తమ పంటను తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని విధిగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు తమ ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, కాంటాలు, ఫ్యాడి క్లీనర్స్, మైచిరింగ్ మిషన్స్ అన్ని అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.17% మాచరింగ్ వచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం షెడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు అవసరమైన మంచి స్థితి సౌకర్యం కల్పించినట్టు ఆమె వివరించారు.అలాగే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నట్టు తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ట్యాబ్ ఎంట్రీ అయిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో దాన్యం డబ్బులు జమ చేస్తున్నట్టు ఆమె వివరించారు. ఇలాంటి సమస్య లేకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ తగిన సూచనలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే రైతులు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు తీసుకొని పరిష్కార మార్గం చూపుతామని అన్నారు.

## తోడేస్తాం.. అమ్మేస్తాం..



**అక్రమ ఇసుక రవాణా పై ఇంటెలిజెన్సీ ఆరా...**
**అక్షరం కథనానికి స్పందించిన అధికారులు...**
**మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా పై అధికారులు చర్యలుతీసుకుంటారా..?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ నవంబర్-8/అక్షరం న్యూస్/**
ధనాపేక్ష దేయంగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అక్రమ ఇసుక రవాణాకు తెరలేపుతున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల వ్యాప్తంగా, అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అక్షరం తెలుగు దినపత్రికలో "ఆగము.. ఆపము".. అనే వార్త ప్రచురించగా, ఇంటిలిజెన్సీ ఆరా తీయడంతో, అక్రమ రవాణా ఇసుక గురించి మండల వ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది. బూర్గంపాడు మండలానికి సంబంధించి సారపాక,నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గొమ్ముూరు, తాళ్ల గొమ్మూరు, గాంధీనగర్, భాస్కర్ నగర్, ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు పగలు, రాత్రి తేడా లేకుండా, గోదావరిలో ఉన్న ఇసుకను వారి సొంత ఆస్తిగా భావించి ఇసుక తోలకాలు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు అక్రమ ఇసుక రవాణా జరిగేందుకుగాను, కొందరు వ్యక్తులు అధికారులతో మంతనాలు కూడా జరుపుతున్నారు అనే గుసగుసలు గట్టిగానే వినపడుతున్నాయి. ఎక్కువగా ఈ అక్రమ ఇసుక రవాణా సారపాక బూర్గంపాడు, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, గొమ్మూరు ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని మండల ప్రజలు వారి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక రవాణాని కట్టడి చేసే విషయంలో, ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.


అక్షరం
08 Nov 2024 - Page 5

ఆగాము... ఆపము

## సీఎం రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్యే విజయ్ జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 8 అక్షరం న్యూస్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని పాండలగుట్ట జగత్ మునీశ్వర స్వామి ఆలయం దగ్గర శ్రీశ్రీశ్రీ బసవత్తుల రాజమౌళి వారి ఆశీస్సులతో అయ్యప్ప దీక్షాపరుల సేవా సమితి ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ భూమి పూజ ఆహ్వానం మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విచ్చేసిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు కేక్ కట్ చెంచు కాలనీలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పలువురు నాయకులు ఎమ్మెల్యే విజయ రమణారావు కు శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం మరియు నా యొక్క జన్మదిన పురస్కరించుకొని చెంచు కాలనీ వాసులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని సంవత్సరం తిరిగేసరికి గుడి నిర్మాణం పూర్తయి అయ్యప్ప స్వామి భక్తులకు అందుబాటులోకి. రావాలని వారు ఆ యొక్క భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజానవేన సదయ్య, మాజీ జడ్పిటిసి లంక సదయ్య,మండల మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మండల మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ద్యాగెటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం నాయకులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లంల దేవేందర్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, పోట్టాల మొండయ్య, మాజీ సర్పంచులు మాదాసి సతీష్, ఓరుగంటి కొమురయ్య, డొంకన మొగిలి, దాసరి నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, నాయకులు రానవేణ శ్రీనివాస్, క్రాంతి కుమార్, గరిగంటి ఐలయ్య, ఆషాడపు సురేష్, తాండ్ర సురేష్,పంజాల సురేష్, బసవత్తుల జ్ఞానేంద్ర చారి, సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, తాండ్ర గోవర్ధన్, మోటం రాజశేఖర్, బందెల శ్రీనివాస్, మరియు మండల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు సభ్యులు స్వాములు ఆయా గ్రామాల అయ్యప్ప స్వామి భక్తులు విజయ రమణారావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లకు అనుమానాలు... అపోహాలు వద్దు...!?

### సివిల్ సప్లై ప్రిన్సిపాల్ సెక్రటరీ డీఎస్. చౌహన్

**మెదక్ బ్యూరో/రామాయంపేట /నవంబర్08(అక్షరం న్యూస్):**
మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని.. . మిల్లర్లలు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ సూచించారు..శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ మెదక్ జిల్లా రైస్ మిల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు.



**సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ... డీఎస్. చౌహన్**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీని కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైంచడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నపుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకవచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు. రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ,జిల్లాలో 490 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు



చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు..కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రపాల్, రా రైస్ ప్రెసిడెంట్ వీరేశం, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లర్స్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఎల్ డి ఎం, తాసిల్దార్ రజని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 9న పెద్దంపేట లో జరిగే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

**గుజ్జుల సత్యనారాయణ రెడ్డి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి పిలుపు**

**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉద్యమాలకు కేంద్రం, పోరాటాల పురిటిగడ్డ, విప్లవాలకు పుట్టినిల్లు పెద్దంపేట గ్రామంలో ఈ నెల 9న జరిగే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయగలరని పిలుపునిస్తున్నాం. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా ఉమ్మడి జిల్లా కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ పెద్దంపేట గడ్డ విప్లవాల కేంద్రంగా అమవుల వారసత్వాన్ని కొనసాగించే విధంగా తిరిగి నిలుపుకోవాల్సిన సమయం వచ్చింది. విప్లవ వ్యతిరేక శక్తులకు పెద్దంపేట గడ్డలో చోటు లేదని మరొక్కసారి చాటి చెప్పాల్సిన సమయం ఇది. అమవుల వారసత్వాన్ని కొనసాగిస్తూ అమరులు కలలుగన్న సమాజం కోసం పెద్దంపేట ప్రజలంతా అగ్రభాగాన నిలబడి ఉద్యమించాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యవాదులు విప్లవకారులు పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరావాలని కోరారు.

## ఎన్టిపిసిలో ఈ నెల 10న జ్యోతి కిరణాలు 2 పుస్తకావిష్కరణ

**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఉద్యోగులు మాజీ ఉద్యోగులు రచించిన జ్యోతి కిరణాలు రెండవ సంపుటం ఈ నెల 10న ఎన్టిపిసి మిలీనియం హాల్లో ఆవిష్కరిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు బాబర్ సలీం పాషా గౌరవ అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరవుతుండగా ఎన్టీపీసీ మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆకుల రామకిషన్ వహిస్తారు. విశిష్ట అతిథులుగా ఉదయ సాహితీ అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య పుస్తక సమీక్షకులు కవి మాడిశెట్టి గోపాల్ ఏలేశ్వరం వెంకటేశ్వర్లు హాజరవుతుండగా తిరుమల సురేందర్ పుస్తక సమర్పణ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టిపిసి గుర్తింపు యూనియన్, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# విజ్జన్న మంత్రి అయితే చూడాలని ఉంది

**ప్రజల మనిషి ఆ పదవి అలంకరించాలి విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి ఆకాంక్ష**

**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే విజ్జన్న జన్మదిన వేడుకలు ఆస్పత్రి స్వీపర్లకు చీరల పంపిణీ**





**పెద్దపల్లి టౌన్ నవంబర్ 8 అక్షరం న్యూస్**

ప్రజల మనిషిగా పేరు ఉన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నను మంత్రి అయితే చూడాలని ఉందని విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి ఆకాంక్షించారు. మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగి ఉండి, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించిన విజ్జన్న మంత్రి పదవికి అసలైన అర్హుడని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ఉన్న ఆయన్ను, అందరూ విజ్జన్న అని పిలుచుకునే గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే విజ్జన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి అయితే చూసి సంతోషపడాలని ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పు రాజు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో పాటు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మేరాజ్, హైమద్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## కోమట్లగూడెం పెద్ద చెరువు కు ఉచిత చేప పిల్లల పంపిణీ

**– మాజీ జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు ఆధ్వర్యంలో**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 8(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గావీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు మాజీ సర్పంచ్ గోగ్గెల సుగుణ లక్ష్మయ్య మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల ప్రధాన కార్యదర్శి రాదరపు కోమురయ్య ముడిగె రాంబాబు గోగ్గెల రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సెస్ అక్రమాలు, వినియోగదారుల ఇబ్బందులపై దృష్టి సారించాలి...!

**టీజీఈఆర్సీ చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ కు కిసాన్ సంగు జిల్లా అధ్యక్షులు ద్యాప దేవయ్య వినతి.**

**రాజన్న సిరిసిల్ల వేములవాడ, నవంబర్ – 08 (అక్షరం న్యూస్):**



సిరిసిల్ల సెస్ లో జరుగుతున్న అవినీతీ, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు ధ్యాప దేవయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల సెస్ లో 2021కి ముందు ఫైల్ బిల్డింగ్ మొత్తం సిద్దాంతపరంగా కాకుండా అక్రమంగా ఉందని, దానిని సరిచేయడము పోవడం వల్ల అవకతవకలుగా నడుస్తున్నదన్నారు. ముఖ్యముగా ఎంపిడీసీఎల్, ఎస్పీడి. సీఎల్ సిద్ధాలకు మార్చాలని,ఇందులో ఆన్ లైను రికార్డు అడిగీతే ఇవ్వరని, సమాధానం చెప్పరని తెలిపారు. వారి ఇష్టానుసారంగా జరుగుచున్నవని, రోజుకు ఎన్ని రాంగ్ రెడింగ్స్ వస్తున్నాయో తెలియదని అన్నారు. సెస్ లో జీఎడీఏఈ ఎలక్ట్రికల్ ఇంజనీయర్లు కారని, అయినప్పటికి ఇంజనీర్లుగా చలామణి అవుతున్నారన్నారు. ఐదారుగురు ఇక్కడే ఉంటూ బదిలీ కాకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని, బదిలీ లంచాలు ఇచ్చుకుంటు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. జనవరి 20, 2023 ఈఆర్సీ బహిరంగ సభలో భయటపడిన తప్పిదాలను సరిచేయుటలేదన్నారు. తగు చర్యలు తీసుకోలేదు. జిల్లా పరిధిలో రైస్ మిల్లులకు, పరిశ్రమలకు హైటే హెచ్ డి విద్యుత్ లైను ఇవ్వాలని, టారిఫ్ రేటు బాగుంటుందని తెలిపారు. అందువల్ల సిరిసిల్ల సెస్ పై దృష్టి సారించి, సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షుడు ధ్యాప దేవయ్య కోరారు.

## సోలార్ లైట్లు పంపిణీ





ఉమ్మడి మండలాల్లో గంగారం కొత్త గూడ కస్తూరిబాయి బాలికల పాఠశాల ఆశ్రమ పాఠశాలల్లో గర్ల్స్ హాస్టల్లో బాలవికాస సంస్థ వరంగల్ వారి సహకారంతో విద్యార్థులకు సోలార్ టేబుల్ లాంప్లను అందజేశారు ఈ సోలార్ టేబుల్ లాంప్ లను8910వ తరగతి విద్యార్థులకు గాను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత రవీందర్ రెడ్డి తెలిపారు ఈబాలవికాస సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన సోలార్ టేబుల్ లాంప్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు బాలవికాస సంస్థ కు పాఠశాల తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్కే యాదగిరి సుర్ణపాక వెంకటరత్నం జర్నలిస్టు మండల అధ్యక్షులు దుర్గం మురళి నేత శంకర్ ఉపాధ్యాయులు బాలవికాస సంస్థ జోనల్ కో ఆర్డినేటర్ ఎం నరేష్ జె కిషన్ జిమ్మడి సర్దార్ తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక ప్రదర్శనలతో ముగిసిన ఎన్టిపిసి రైజింగ్ డే సంబరాలు









**జ్యోతి నగర్ నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

, ఎన్టిపిసి సంస్థ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేదార్ రంజన్ పాండు, ప్రాజెక్ట్ హెడ్ (రామగుండం %ః% తెలంగాణ) మరియు రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సౌత్) హాజరయ్యారు. జనరల్ మేనేజర్‌లు, సీనియర్ అధికారులు గుర్తింపు యూనియన్, నియర్ మరియు దీప్తి మహిళా సమితి యూనియన్‌లు అసోసియేషన్‌ల ప్రతినిధులు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ఈడి ప్రారంభించారు. అనంతరం, కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలలో ఎన్టిపిసి యొక్క ప్రయాణాన్ని వివరించారు. సంస్థ యొక్క విజయాలు భవిష్యత్తు కోసం ఎన్ టి పి స చేపడుతున్న అనేక అంశాలను ప్రస్తావించారు. లేహ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఇంధన బస్సులను ప్రారంభించడం మరియు సి ఓ టు నుండి మిథనాల్‌ను అగ్రగామిగా ఉత్పత్తి చేయడం వంటి ఇటీవలి కార్యక్రమాలతో సహా స్థిరమైన అభివృద్ధికి ఎన్ టి పి సి యొక్క నిబద్ధతను ఆయన నొక్కిచెప్పారు. అతని స్ఫూర్తిదాయకమైన మాటలు భారతదేశ ఇంధన భవిష్యత్తును ఆవిష్కరణ మరియు పర్యావరణ బాధ్యతతో నడిపించడానికి ఎన్ టి పి సి యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటించాయి.ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన మేడూరి సాయికృష్ణ బృందం శాస్త్రీయ గాత్ర ప్రదర్శనతో ప్రారంభమై, మనోహరమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను మనోహరమైన సంగీతంతో ఆకర్షించాయి. ఆ తర్వాత శారవాణి కూచిపూడి నృత్యాలయం, మంచిర్యాల కళాకారులచే వైబ్రెంట్ కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది, ఇది భారతీయ సాంప్రదాయ నృత్యంలోని సౌమ్యతను మరియు సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ అధికారుల సంఘం నేతలు మహేందర్ నవనీత్ క్లబ్ కార్యదర్శి రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి పుణ్యక్షేత్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**విజయరమణారావు పుట్టినరోజు సందర్భంగా నరసింహస్వామి దర్శనం**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు శుక్రవారం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రెడ్డి తుమ్మల నాగేశ్వర్ రావు విప్ బీర్ల ఐలయ్య పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావులు ఆలయానికి రాగా ఆలయ కమిటీ మరియు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాల సాక్షిగా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రులు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వారు ఎల్లప్పుడూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరినట్లు తెలిపారు

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్–08 అక్షరం న్యూస్**



వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ సేకరణ అంశాల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, వరంగల్ –మంచిర్యాల 136 జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ త్వరగా ముగిసేలా చూడాలని అధికారులకు సూచించారు. అవార్డు పాస్ చేసిన భూసేకరణ కేసులను సంబంధిత జాతీయ రహదారి అథారిటీకి అప్పగించాలని, పెండింగ్ లో ఉన్న పెమెంట్స్ యొక్క వివరాలను తెప్పించుకొని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు.అనంతరం సింగరేణి సంబంధించి పెండింగ్ ఆర్%ఃు%ఆర్ సమస్యలపై రివ్యూ నిర్వహించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్ లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్**

అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్ యాదవ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సందనవేణి రాజేందర్ యాదవ్ తెలిపారు ఈమేరకు శ్రీనివాస్ యాదవ్ కు శుక్రవారం పెద్దపల్లిలో నియామక పత్రం అందజేశారు యాదవుల ఐక్యత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీనివాస్ కు సూచించారు కాగా తన నియామకానికి సహకరించిన మేకల మల్లేశం యాదవ్ సందనవేణి రాజేందర్.యాదవ సంఘం నాయకులు సభ్యులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో యాదవులను ఏకతాటిపైకి తెచ్చి యాదవుల సమస్యల పరిష్కారానికి అగ్ర నాయకులు స్థానిక నాయకుల సహకారంతో కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు

## 30 సం" పైబడిన వారికి రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలి



ఎన్.పి, ఎన్.సిడి ప్రోగ్రాం సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /నవంబర్.08/ అక్షరం న్యూస్‌బీ 30 సంవత్సరాల పైబడిన వారికి రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేస్తున్న ఎంఎల్.హెచ్.పి, ఏ.ఎన్. ఎం మరియు సూపర్వైజర్లకు ఎన్.పి, ఎన్.సిడి సమావేశం ను పాల్వంచలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ మాట్లాడుతూ స్క్రీనింగ్ నిర్వహించి వ్యాధులను గుర్తించి చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారు సుమారుగా 5,43,232 మంది ఉన్నారని, వారిలో ఇప్పటివరకు 2,55,895 స్క్రీనింగ్ చేయడం జరిగిందని, ఇంకా 2,87,337 మందిని ఫిబ్రవరి 2025 వరకు స్క్రీనింగ్ నిర్వహించి పూర్తి చేయాలని కోరారు. ఇప్పటివరకు రక్త పోటు 30,692 మంది, మధుమేహంతో 16,415 మంది బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సను అందించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధు వరుణ్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత ,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి....-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్ 08(అక్షరంన్యూస్):భద్రాద్రికొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్లను సందర్శించారు.అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ముందుగా పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున కేటాయించిన ప్రభుత్వ సామాగ్రిని పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విధులపరంగా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని,ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అందరికి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించే విధంగా పలు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై రాజేందర్,ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, టిఎస్ఎస్పి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 80 శాతం విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఉండేలా చర్యలు




.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలిటీచర్లతో తెనేటి విందు కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ – 08 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో విద్యా సంవత్సరం ముగిసిన నాటికి కనీసం 80 శాతం మంది విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా టీచర్లు చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన తెనేటి విందు కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మన పాఠశాలలో చదివే విద్యార్థులలో కనీసం 80 శాతం మేర విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, మంచి ప్రగతి ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టీచర్ల యొక్క వ్యక్తిగత అచీవ్మెంట్స్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, బాగా పనిచేసే ఉపాధ్యాయులు ఇతరు ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలని, ఆస్ఫూర్తితో మిగిలిన ఉపాధ్యాయుల సైతం ఉత్సాహంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో మరిన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో ఎక్కడ వెనుకాడకుండా ఉపాధ్యాయులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నా,రు.

## ప్యాక్స్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి



... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలినూతనంగా మరో 5-7 ప్యాక్స్ ఏర్పాటుకు చర్యలు

లిలినూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -08 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అన్ని రకాల సేవలు అందించడం కోసం ప్రాథమిక సహకార సంఘాల (ప్యాక్స్) జిల్లాలోని ప్రతి గ్రామం మండలం కవర్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న 20 ప్యాక్స్ కు అదనంగా మరో 5 నుంచి 7 ప్యాక్స్ ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాక్స్ ద్వారా రైతులకు దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలతో పాటు అవసరమైన ఎరువులు విత్తనాలు అమ్మకం వారి ధాన్య సేకరణ బంగారు రుణాలు, ఇతర సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు చిన్న కాల్వల ప్యాక్స్ పరిధిలోని జన ఔషధ కేంద్రాలను నిర్వహించేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎఫ్.సి.ఎస్ అనుకూలంగా ఉన్నచోట డైరీ కార్పొరేటర్ సొసైటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డైరీ కార్పొరేటు సొసైటీలో ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ఆర్థిక సహకారమైన నాబార్డు ద్వారా అందించాలని కలెక్టర్ డిడిఎం నాబార్డ్ ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గోదాములు , కోల్డ్ స్టోరేజీ, రైస్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు వస్తే అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డిడిఎం నాబార్డ్, జిల్లా మత్స్యశాఖ అధికారి లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే విజయరమణ రావు జన్మదిన వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రం లో

శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ్యులు విజయరమణ రావు జన్మదిన సందర్భంగా మండలం కేంద్రంలో గల 22 గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ గ్రామాల గ్రామ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఓదెల జండా చౌరస్తా నుండి డీజే ఊరేగింపుతో బయలుదేరి ఓదెల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో భారీ ఎత్తున సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 22 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో 22 కేకులను ఒకేసారి కట్ చేసి రేవంత్ రెడ్డి విజయ రమణారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి మరియు అభివృద్ధి దాత రైతు పక్షపాతి మాట ఇచ్చి మడమ తిప్పని వ్యక్తి వ్యక్తి పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కళ్ళల్లో ఆనందం నింపడమే తమ ధ్యేయంగా అదే విధంగా రైతులను కంటికి రెప్పలా కాపాడుకొని ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అంటూ అండగా నిలిచి విజయ రమణారావు అని అన్నారు

అనంతరం పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు పేరుమీద అన్నదాన కార్యక్రమం అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు బుక్స్ పెన్ను పెన్సిల్లు అందజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు తనయుడు చింతకుంట గోపికృష్ణ హాజరయ్యారు

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి నాయకులు గుండేటి మధు యాదవ్ విజయేందర్ రెడ్డి కోట సత్యనారాయణరెడ్డి చీకట్ల మొండయ్య గుండేటి ఐలయ్య యాదవ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ యాదగిరి సమయ ముదిరాజ్ కంకణాల భాస్కర్ రెడ్డి సామ శంకర్ అంబాల కొమురయ్య డాక్టర్ రాజయ్య చింతం కుమారస్వామి గడిగొప్పుల సంతోష్ తో పాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## పి.ఎస్.ఆర్.యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /నవంబర్.08/ అక్షరం న్యూస్‌బీ పీ.ఎస్.ఆర్ యూత్ నాయకులు బత్తిని రాజశేఖర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ పరిధిలోని నాగయ్య



గడ్డ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో కేక్ కోసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బత్తిని రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని , దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వరసత్వాన్ని అందిపుచ్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్టాన్ని అభివృద్ధిలో నెం వన్ నిలపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టిరాజు, గుంజ వెంకన్న,

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యానికి మద్దతు ధర పొందాలి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరు పరిశీలన

ఉమ్మడి జిల్లా ప్రత్యేకనోడల్ అధికారి టీ. వినయ్ కృష్ణా రెడ్డి

జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్08 :

ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక/నోడల్ (ధాన్యం కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) అధికారి టీ. వినయ్ కృష్ణా రెడ్డిఅన్నారు

మండలంలోని కోమల్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను, వాటికి సంబంధించిన చెల్లింపుల వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వ పెట్టుకోవద్దని ఆదేశించారు. టోకెన్ల పద్ధతిని పాటించాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు, సన్న రకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాల నమోదును పూర్తిచేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు,అలాగే మండలంలోని కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో ప్రత్యేక అధికారులు, క్లస్టర్ అధికారులు, సూపర్వైజర్ల విధులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.సర్వేలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే సమగ్రంగా జరిగేలా చూడాలన్నారు.ఈ పరిశీలనలో ప్రత్యేక అధికారి వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, తహసిల్దార్ మోహసిన్, ఎంపీడీవో శ్రీనివాసులు ,ఏపీఎం సారయ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు..

విద్యార్థుల సమక్షంలో యన్.బి.ఐ.టి.,



ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం యన్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వేడుకగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హోదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తన పుట్టిరోజేనని కృష్ణ అభిప్రాయపడ్డారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడ్డ వారికి విజయం చేరువ అవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా మాజీ డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం తో పాటు కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్, గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" యన్. శ్రీనివాసరావు, డా' జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు



చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి: జి.భానుమతి

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /నవంబర్.08/ అక్షరం న్యూస్‌బీ చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి హెచ్చరించారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం జూలూరుపాడులో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలొ న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. లీగల్ సర్వీసేస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. బాల కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలను వీడనాడి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందుకు క్రమశిక్షణ మరియు ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం మరియు నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.

## మైక్రో ఫైనాన్స్ వేధింపులను అరికట్టాలి ..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8( అక్షరంన్యూస్)

తల్లాడలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు పేద ప్రజల

ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ఐదుగురు సభ్యులు తో గ్రూపు ఏర్పాటు చేసి వారికి అధిక వడ్డీలకు వాయిదాల పద్ధతిలో చెల్లించే విధంగా రుణాలు ఇస్తుంటారు వారు ఇచ్చిన తేదీన ఏ ఒక్క సభ్యుడు కుటుంబ కారణాల రీత్యా చెల్లించకపోయిన వారిపై మైక్రో ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులు దాడులకు దిగుతుంటారు మిగతా నలుగురు సభ్యులను వాయిదా సొమ్మును చెల్లించని సభ్యుని రుణాన్ని

కూడా చెల్లించాలని ఒత్తిడి చేస్తుంటారు. ఈ క్రమంలో మండలం కేశవాపురం గ్రామంలో ఇలాంటి వేధింపులకు గురై మనస్థాపన చెంది ఆత్మహత్యకు పాల్పడిన బాసాటి సురేష్ ను పరామర్శించిన సిపిఎం సీనియర్ నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడిన సురేష్ కు హాస్పిటల్ ఖర్చులు 80 వేల రూపాయలు అయినాయి కోలుకోలేని పరిస్థితులలో మంచంలో ఉన్న సురేష్ ను మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు కొనసాగుతున్నాయి.. ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులతో మాట్లాడిన ఫలితంగా కొంత సమయం ఇచ్చారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు ఒకవైపు ఉపాధి సరిగా లేక వచ్చిన అరకొర పైసలతో తమ జీవనాన్ని కొనసాగిస్తున్న అనేకమంది పేదల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలని పేదలకు అవసరమైన ఆర్థిక అవసరాలకు తగిన రుణాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే వ్యక్తిగత హామీతో మంజూరు చేయించి పేదలను ఆదుకొని వారిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

మన్నేపల్లి రామారావు మన్నేపల్లి అర్జున్ రావు పాటిబండ్ల సత్యనారాయణ చావా సతీష్ మన్నేపల్లి శ్రీనివాసరావు సాలిక సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి మందిరంలో శివాభిషేకం...



ఆలయాల్లో ఆకాశదీపోత్సవాలు..

ఖమ్మం/ వైరా నవంబర్ 8 (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలో శ్రీ హరి సుత అయ్యప్ప క్షేత్రం పూర్వ పాత శివాలయం శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర స్వామి సమేత శ్రీ శిరిడి సాయి మందిరం నందు అభిషేకాలను ఘనంగా నిర్వహిస్తున్నారు మందిరంలో ఆలయ అర్చకులు ఆశిష్ పాండే శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు మహా రుద్రాభిషేకాలు బిల్వర్చనలు పంచామృతములతో స్వామివారికి ప్రతిరోజు ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తున్నారు ప్రతిరోజు పూర్వ శివాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం శ్రీ కోదండ రామాలయం దేవాలయాల్లో ఆకాశదీపోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు ఆలయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. అర్చకులు మాట్లాడుతూ 9వ తారీకు శనివారం 365 ఒత్తులతో దీపాలు వెలిగిస్తే కోటి జన్మల పుణ్యం లభిస్తుందని తెలిపారు ఈ సంవత్సరం నవంబర్ 9వ తేదీన శనివారం నాడు కోటి సోమవారం వచ్చింది కోటి సోమవారం నాడు భక్తులు ఇంట్లో పూజ చేసుకుంటే కోటి సోమవారాలపాటు ఆ పరమశివుడిని పూజించినంత పుణ్యం లభిస్తుందని అయితే ఈ పవిత్రమైన కోటి సోమవారం అంటే సోమవారం రోజున రాదని కార్తీక మాసంలో ఏ రోజైతే శ్రవణా నక్షత్రం ఉంటుందో ఆ రోజే కోటి సోమవారం పరిగణిస్తారని తెలిపారు కావున భక్తులందరూ శనివారం రోజున శివుడికి నీటితో అభిషేకం చేస్తే రాజయోగం పడుతుందని కోటి జన్మల పుణ్యం లభిస్తుందని తెలిపారు కావున మహిళలందరూ తప్పనిసరిగా శనివారం రోజు తెల్లవారుజామున లేచి మంచి దుస్తులతో ఒత్తులు వెలిగించుకోవాలని తెలిపారు షిరిడి సాయి మందిరంలో కార్తీకమాస ప్రతి సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల జ్యోతిర్లింగార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అర్చకులు ఆశిష్ పాండే తెలిపారు అభిషేక కార్యక్రమాల్లో మందిర కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మిద్దె చిన్న వెంకట సుబ్బారావు వెంకటేశ్వరరావు పోలా వేణు మిట్టపల్లి నాగేంద్రబాబు పిల్లలమర్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు:

## సమగ్ర సర్వేతో సామాజిక వివక్ష రూపుమాపు

**మాజీ ఎంపీ వి.హనుమంతరావు**

హైదరాబాద్, నవంబర్ 8 (

: హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమ గ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్‌పేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్‌పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**



హైదరాబాద్, నవంబర్ 8 అక్షరంన్యూస్)

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు










భువనగిరి, నవంబర్ 8 ( అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రిని అడ్డుకుంటారనే అనుమానంతో బీబీనగర్, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు, చిట్యాల మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరులో హౌస్ అరెస్టు చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. వలిగొండ, సంగెంలో వందలాది మంది పోలీసులను మోహరించారు. కాగా, పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ ఖండించింది. నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన్ని వదిలి, హెలికాప్టర్‌లో పాదయాత్రకు సిద్ధమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించే విధంగా రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. పాదయాత్ర మార్గమధ్యంలో ఆయనకు ఎవరెవరు వంగి దండాలు పెట్టాలి, మెడలో ఎవరు దండలు వేయాలి, హారతులు ఎవరు పట్టాలి, పార్టీ కార్యకర్తల గుంపులు ఎక్కడెక్కడ నిలబడి జై కొట్టాలి.. అనే అంశాలపై ముందస్తుగానే పకడ్బందీ ప్లాన్ చేశారు. ఎంపిక చేసిన రైతులు మాత్రమే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు వీలుగా సమావేశ స్థలాన్ని సిద్ధంచేసి పెట్టినట్టు తెలిసింది. రైతు సమావేశంలో సీఎంను ఏఏ ప్రశ్నలు అడగాలనే దాని మీద ఓ ఎంపీ సమక్షంలో ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్టు తెలుస్తున్నది. పతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టడానికి మూసీ పరీవాహక ప్రాంతం వెంట పాదయాత్ర చేస్తానని తొలుత సీఎం రెవంత్‌రెడ్డి ప్రకటించారు.

### పాదయాత్ర కుదింపు

సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని అదేరోజున మూసీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తానని తొలుత ప్రకటించారు. సంగెం గ్రామం నుంచి మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే మూడు రోజులు చేస్తానన్న పాదయాత్ర.. ప్రజా వ్యతిరేకత కారణంగా ఒక్కరోజుకే కుదించి మొక్కుబడిగా చేపడుతున్నట్టు అర్థమవుతున్నది. ఈ మేరకు శుక్రవారం ఉదయం సంగెం నుంచి మూసీ నది కుడి ఒడ్డు నుంచి యాత్ర ప్రారంభమై, భీమలింగం వరకు దాదాపు 2.5 కిలోమీటర్ల వరకే పాదయాత్ర కొనసాగుతుందని, అక్కడి నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు యాత్ర కొనసాగిస్తారని నిర్వాహకులు ప్రకటించారు.

# కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో వంచన

- **దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**
- **మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్**

హైదరాబాద్,నవంబర్8((అక్షరంన్యూస్)

కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిజెపి విమర్శించింది. వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మోడల్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాహుల్ గాంధీ ముందు వారి తాత, ముత్తాతలచరిత్ర తెలుసుకోవాలన్నారు. చరిత్ర తెలుసుకొని బడుగు బలహీనర్గాలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ చరిత్ర రేవంత్ రెడ్డికి తెలియదు. కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించవద్దని అప్పట్లోనే రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. మండల కమిషన్‌ను ఇందిరాగాంధీ పక్కన పెట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్ల వల్ల దేశం బాగుపడదని రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

## టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించిన :చారుగుండ్ల రమేష్



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ నవంబర్.08/ అక్షరం న్యూస్బీ కార్మికుల ఉద్యోగుల మరియు ఆర్టిజన్స్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం అన్ని సంఘాలు కలిసి పోరాటం చేద్దాం అని చారుగుండ్ల రమేష్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో రిథమ్ కన్వెన్షన్ నందు జరిగిన టిఆర్.వీకే.ఎస్ సీఈసీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చారుగుండ్ల రమేష్ పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కోడూరి ప్రకాష్ రాష్ట్ర అధ్యక్షులు , కె వి జాన్సన్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్,యూసుఫ్ , అజీజ్ , ప్రభాకర్ , జన్కో కంపెనీ అధ్యక్షులు శ్రీ రఘోత్తం ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. రాంబాబు, ఆర్. శ్రీనివాస్ ,నాయకులు తోట కోటేశ్వర రావు , ముత్యాల రాంబాబు, ధర్మపురి నాగేశ్వర రావు ,నాదెళ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సమగ్ర కుటుంబ సర్వేకు ప్రత్యేక చర్యలు



– కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 08/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో సమగ్ర కుటుంబ సర్వేను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలో డోర్ స్టికరింగ్ ప్రక్రియను కార్పోరేషన్ పరిధిలోని 3 వ డివిజన్ కుక్కల మాన్యం, శాంతినగర్ కాలనీ, ఆరవ డివిజన్ మధుపార్కు అపార్టుమెంట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పోరేషన్ కమిషనర్ హాజరై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు అడిగిన జాబితా ప్రకారం ప్రజలు వివరాలను వెల్లడించాలన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను సైతం ముమ్మరం చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ జీ,.యాదయ్య, మేనేజర్ ఈ.మంజులత, ఆర్ఐ కే.శివకుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాట్ పూజలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు అడికె రాజు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 08/ అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లక్ష్మిగూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ లో కార్తీకమాస ఉత్తర సమాజ్ ఆధ్వర్యంలో చాట్ పూజను నిర్వహించడం సంతోషంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు అడికె రాజు అన్నారు. శుక్రవారం నిర్వహించిన చాట్ పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు రెండు రోజులు ఉపవాసాలు ఉండి సూర్య భగవానుని పరమ పవిత్రంగా పూజించడం జరుగుతుందని వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో కార్తీకమాస వన భోజనాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 08/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అంతర్గతంగా ఉన్న అల్కాపూర్ మహాత్మా గాంధీ పార్క్ వద్ద స్థానిక మహిళలందరూ సమూహికంగా కార్తీక మాస వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా శ్రీ లలిత సహస్రనామం, సౌందర్యలహరి, లింగాష్టకము, శివానందలహరితో పాటు పలు ఆధ్యాత్మిక పరంగా ఏర్పాటు చేసిన సంకీర్తనలతో కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలను వడ్డించుకున్నారు. ఈ విధంగా గత అర్ధదశాబ్ద కాలంగా మహిళలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. మున్ముందు ఇదే విధంగా ఆనందభరితంగా జరుపుకుంటామని ఆర్గనైజర్ పద్మ, బొలిశెట్టి సుగుణలు తెలిపారు.


## ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ ఫారంను తొలగించాలని ఫిర్యాదులు

**- అయినా తొలగించడంలో విఫలమవుతున్న విద్యుత్ అధికారులు**

**- చర్యలు తీసుకోవాలని కోరిన ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అవినాష్**

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 08/





అక్షరం న్యూస్ : ఏళ్ల తరబడి విద్యుత్ సమస్యలు తలెత్తినా పరిష్కరించడంలో అధికారులు పట్టించుకోవడంలో విఫలమవుతున్నారని ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అవినాష్ ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. కేవలం నోటీసులతో సరిపెడుతున్నారని స్థానికులు వివరిస్తున్నారు. వివరాల ప్రకారం.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ నెంబర్ 7 లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫారం తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 రోజుల్లోనే ట్రాన్స్ఫారం తొలగించాలని అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ నాలుగు నెలలు గడిచినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ లేఖ అందిన తేదీ నుంచి 30 రోజులలోపు డీటీఆర్‌ను మార్చాలని సూచించబడిందన్నారు. లేకపోతే తదుపరి నోటీసు లేకుండా సేవ డిస్‌కనెక్ట్ చేయబడుతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

## విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట...



రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన

వసతులతో అత్యుత్తమ బోధన.. మంత్రి పొంగులేటి

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి..

విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం

చేసిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, అన్ని రకాల

మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు తెలిపి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి పాఠశాల/కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యత తో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ, మంత్రి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలయిన దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు.

చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## తల్లాడ లో రాయల రాము ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును ఆయన కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు తగ్గింపు తదితర మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి, అయినాల నరసింహారావు, మొక్కా బసవయ్య, బీసీ నాయకులు రావుల గోపి గౌడ్, గుజ్జర్లపూడి చింటూ, రాగం రమణ, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాలలో చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 8 అక్షరం న్యూస్: మండలంలోని మల్యాల గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చుతూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కాసర్ల సాగర్ రెడ్డి, సంధి సంజీవరెడ్డి, వార్డ్ మెంబర్లు పంజాల సురేష్, బండారి సురేష్, రేళ్ళ నాగేష్,కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల తిరుపతి, కూనార రమేష్, అలివేలు రాజిరెడ్డి, ఎర్రబాటి రవి,సాయి,ప్రమోద్ జ్ఞానేంద్ర చారి, దోబిల శ్రీనివాస్, విష్ణువర్ధన్,ఓదెలు, సంపత్, రాజేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




నల్గొండ /అడవిదేవులపల్లి/ నవంబర్ 8 /అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి మండల కాంగ్రెస్ నాయకు లతో కలిసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బిసి కులగనన సర్వే కు ప్రజలందరూ కూడా సహకరించాలని ఈ యొక్క సర్వేలో అన్ని కులాల వారు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి రామ్మూర్తి బండి నరసింహారావు పేర్ల గంగరాజు గొడుగు హనుమయ్య పిల్లి చిరంజీవి నేతినూరి జనార్ధన్ బాసాని కృష్ణ. అన్నె బోయిన మల్లికార్జున్ గడ్డం సైదయ్య బండి సాయికుమార్ బొడ్డుపల్లి నారాయణ. మట్ట సైదయ్య. సాయం సతీష్ గౌడ్ నారబోయిన కృష్ణ చెన్నబోయిన శ్రీకాంత్ మహేష్ మరియు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 8 (అక్షరంన్యూస్)తల్లాడ మండల లో సత్తుపల్లి మాజీ ఎమ్మెలేసండ్ర వెంకటవీరయ్య శు క్రవారం పర్యటించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన అయిలూరి భిక్షం రెడ్డి, శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు సత్యనారాయణ రెడ్డి ఉదయ ల వివాహ మహోత్సవం వేడుకలో సండ్ర వెంకటవీరయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్ , కుర్నవల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శివ రెడ్డి , కుర్నవల్లి మాజీ ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

